**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బిఐ)**

**ద్రవ్య నిర్వహణ (కరెన్సీ మేనేజ్మెంట్) శాఖ**

**సిటిజెన్స్ చార్టర్**

1. సిటిజెన్స్ చార్టర్ యొక్క లక్ష్యం

ఈ సిటిజెన్స్ చార్టర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేత నోట్లు మరియు నాణాల మార్పిడి (ఎక్స్ఛేంజ్) విషయంలో అందజేయబడిన వివిధ వసతులపై మరియు ఆర్ బిఐ ఇష్యూ కార్యాలయాలు మరియు వాణిజ్య బ్యాంక్ శాఖల వద్ద అందజేయబడే సేవల సాధారణ ప్రమాణాల యొక్క సమాచారం అందజేస్తుంది.

2. ఆర్ బిఐ ఇష్యూ కార్యాలయాల వద్ద లభించే సేవలు

ఇష్యూ డిపార్ట్మెంట్ పనిచేసే ఆర్ బిఐ కార్యాలయాలు, ప్రజలకు వారి మురికిపట్టిన మరియు చిరిగిపోయిన నోట్లతో సహా నోట్లు మరియు వాడుకలో లేని లేదా అరిగిపోయిన నాణాలతో సహా నాణాలను మార్పిడి చేసుకునేందుకు వసతిని అందజేస్తాయి. మార్పిడి చేసుకునే వసతిని వ్యాపార గంటల్లో తమ కౌంటర్ల వద్ద ఉచితంగా అందించేందుకు బ్యాంక్ బద్ధమై ఉంది.

3. మార్పిడి వసతులను అందజేసే ఆర్ బిఐ కార్యాలయాల పేర్లు

అహ్మదాబాద్, బెంగుళూరు, బేలాపూర్ (నవీ ముంబయి), భోపాల్, భుబనేశ్వర్, చండీగడ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్ము, కాన్పూర్, కోచి, కోల్కటా, లక్నో, ముంబయి, నాగ్పూర్, న్యూ ఢిల్లీ, పాట్నా మరియు తిరువనంతపురం వద్ద గల బ్యాంక్ యొక్క ప్రాంతీయ కార్యాలయాల కౌంటర్ల వద్ద వసతులు అందజేయబడతాయి.

4. నాణాలను వితరణ చేసే వాటి (కాయిస్ డిస్పెన్సర్స్) సహాయంతో నోట్లను నాణాల్లోకి మార్పిడి

రిజర్వ్ బ్యాంక్ యొక్క ప్రాంతీయ కార్యాలయాల బ్యాంకింగ్ హాళ్ళ వద్ద ఏర్పాటు చేయబడిన నాణాలను వితరణ చేసే వాటి (కాయిస్ డిస్పెన్సర్స్) ని ఉపయోగిస్తూ మామూలు ప్రజలు కూడా వారి నోట్లను నాణాల్లోకి మార్పిడి చేయించుకోవచ్చు

5. బ్యాంక్ యొక్క పబ్లిక్ కౌంటర్ల వద్ద మురికిపట్టిన మరియు చిరిగిపోయిన నోట్లు మరియు నాణాల మార్పిడి

బ్యాంక్ యొక్క కార్యాలయాల కౌంటర్ల వద్ద సాధారణ ప్రజలు ఈ క్రింది వసతులను వినియోగించుకొనవచ్చు.

(ఎ) మురికిపట్టిన నోట్ల మార్పిడి. వాడుక వల్ల అరిగిపోయి కుంటుపడిన లేదా తేలికపాటిగా చిరిగిన లేదా నూనె, రంగు, సిరా వగైరాల వల్ల రూప భంగమైన నోటు మురికిపట్టిన నోటుగా పరిగణించబడుతుంది. సులభ మార్పిడి వీలు కల్పించేందుకు, నెంబర్లు చెక్కు చెదరకుండా ఉండి నిలువుగా లేదా మధ్యకి దగ్గరగా విభజించబడిన నోట్లు కూడా మురికిపట్టిన నోట్లుగా పరిగణించబడుతాయి. రాజకీయ లేదా ధార్మిక నినాదాలు వ్రాయబడిన నోట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పిడికి యోగ్యము కావు.

(బి) చిరిగిపోయిన నోట్ల మార్పిడి. చిరిగిపోయిన నోటు అనేది దాని నుంచి ఒక భాగం లోపమై ఉన్నది లేదా ముక్కలతో అతుకుపెట్టబడిన నోటు, అయితే సమర్పించబడిన నోటు నోటు యొక్క అర్ధ ప్రదేశం కంటే తక్కువ కాకుండా ఉండి మరియు ఆ నోటు కనక అతుకుపెట్టబడిన నోటు అయినట్లయితే, ప్రతి ముక్క, 'ప్రిస్క్రైబ్డ్ ఆఫీసర్' అభిప్రాయంలో [ఆర్ బిఐ యొక్క (నోటు తిరిగి చెల్లింపు (రిఫండ్)) నియమాలలో నిర్వచించబడిన విధంగా]ఒకే నోటు యొక్క భాగంగా గుర్తించబడే విధంగా ఉండాలి.

ఆర్ బిఐ యొక్క (నోటు తిరిగి చెల్లింపు (రిఫండ్)) నియమాలు, 1975 (1980 వరకు సవరించబడినట్లుగా) ఆర్ బిఐ యొక్క వెబ్ సైట్ http://www.rbi.org.in లో "ప్రచురణలు" శీర్షిక మరియు " అప్పుడప్పుడు ప్రచురణలు" ఉప శీర్షిక క్రింద పోస్ట్ చేయబడ్డాయి.

(సి) వాడుకలో లేని నాణాలతో సహా నాణాలను నోట్లు లేదా నాణాల్లోకి మార్పిడి

6. ట్రిపుల్ లాక్ రిసెప్టకిల్ ద్వారా లేదా పోస్ట్ ద్వారా అందుకున్న చిరిగిపోయిన/ ముక్కలైన నోట్ల మార్పిడి

వారి చిరిగిపోయిన/ ముక్కలైన నోట్లను సమర్పించడానికి బ్యాంక్ యొక్క కౌంటర్ల వద్ద వేచి ఉండలేని సాధారణ ప్రజానీకానికి నోటు మార్పిడి వసతిని అందజేసేందుకు, బ్యాంక్ యొక్క కార్యాలయాలు "ట్రిపుల్ లాక్ రిసెప్టకిల్ (టిఎల్ఆర్)" అనబడే ఒక తాళం పెట్టబడిన పెట్టెలో తమ చిరిగిపోయిన/ ముక్కలైన నోట్లను జమ చేసే వసతిని అందజేస్తాయి. టిఎల్ఆర్ పెట్టె ఒక నిర్దిష్టమైన కౌంటర్ వద్ద ఉంచబడుతుంది మరియు విచారణ (ఎంక్వైరీ) కౌంటర్ వద్ద లభించే ఒక మూసి వేయబడిన కవర్లో నోట్లు పెట్టెలోకి జారవిడవ వచ్చు. సమర్పించేవారు (టెండరర్) వారు సమర్పించే నోట్ల యొక్క వివరాలు, వారి పేరు, చిరునామా మరియు బ్యాంక్ ఖాతా సంఖ్యను కవర్ పై వ్రాయవలసిన అవసరం ఉంటుంది. సాధారణ ప్రజలు చిరిగిపోయిన/ ముక్కలైన నోట్లను ఆర్ బిఐ యొక్క కార్యాలయాలకు బీమా మరియు రిజిస్టర్ చేయబడిన పోస్ట్ ద్వారా కూడా పంపవచ్చును. వారి స్వంత మేలు కోసం, అటువంటి కవర్లు రిజిస్టర్ మరియు బీమా చేయబడిన పోస్ట్ ద్వారా పంపవలెను. నోట్ తిరిగి చెల్లింపు (రిఫండ్) నియమాల ప్రకారం చెల్లించదగినవిగా కనుగొన్న నోట్ల యొక్క మార్పిడి మూల్యాన్ని (ఎక్స్ఛేంజ్ వేల్యూ) ప్రస్తుతం ఉచితమైన ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీస్/ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్ ఫర్ (ఇఎఫ్ టి) ద్వారా సమర్పించేవారి (టెండరర్) బ్యాంక్ ఖాతాకు జమ చేయబడుతుంది. ఒక వేళ సమర్పించేవారికి (టెండరర్) బ్యాంక్ ఖాతా లేనట్లయితే లేదా అతను నివసించే ప్రదేశంలో క్లియరింగ్ సర్వీస్/ ప్రొవిజస్ (అవకాశం) లేనట్లయితే, సమర్పించేవారి (టెండరర్) ఖర్చుపై మార్పిడి మూల్యం (ఎక్స్ఛేంజ్ వేల్యూ) బ్యాంక్ డ్రాఫ్ట్/ మనీ ఆర్డర్ ద్వారా చెల్లించబడుతుంది. టిఎల్ఆర్ వసతి కేవలం చిరిగిపోయిన/ ముక్కలైన నోట్లకు లభిస్తుంది కాని మురికిపట్టిన నోట్లకు కాదు.

7. సర్వీస్ (సేవ) యొక్క సాధారణ షరతులు

(i) బ్యాంక్ యొక్క కౌంటర్ల వద్ద మార్పిడి వసతి ఆయా ప్రాంతీయ కార్యాలయాల వ్యాపార వేళల్లో ఉచితంగా లభిస్తుంది.

(ii) ప్రతి కార్యాలయం వద్ద ఏ కౌంటర్ల వద్ద మార్పిడి వసతి లభిస్తుందో వాటి క్రమ సంఖ్యలు బ్యాంక్ యొక్క ప్రతి కార్యాలయం యొక్క బ్యాంకింగ్ హాల్ లో ప్రదర్శించబడతాయి.

(iii) సమాన్య వ్యాపార వేళలు మూయబడిన తర్వాత ఒక గంట వరకు మూయబడిన కవర్లల్లో చిరిగిపోయిన/ ముక్కలైన నోట్లు ట్రిపుల్ లాక్ రిసెప్టకిల్ లో అందుకోబడతాయి.

(iv) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క (నోటు తిరిగి చెల్లింపు (రిఫండ్)) నియమాల క్రింద అనుగ్రహపూర్వకంగా బ్యాంక్ ద్వారా చిరిగిపోయిన/ ముక్కలైన నోట్లు మార్పిడి చేయబడతాయి. నియమాల ప్రకారం చిరిగిపోయిన/ ముక్కలైన నోట్ చెల్లింపు యోగ్యం కానట్లయితే, అదే తిరస్కరించబడుతుంది మరియు సమర్పించేవారికి (టెండరర్) తిరస్కరణ సలహా (రిజెక్షస్ ఎడ్వైజ్) అందజేయబడుతుంది. తిరస్కరించబడిన నోటు బ్యాంక్ చేత అట్టిపెట్టుకోబడుతుంది మరియు నాలుగు నెలల తర్వాత ధ్వంసం చేయబడుతుంది.

(v) దొంగ సంతకం (ఫోర్జ్) చేయబడినట్లుగా/ నకిలీ వాటిగా కనుగొనబడిన నోట్లు/ నాణాలు స్వాధీనం చేసుకోబడతాయి (ఇంపౌండెడ్) మరియు అందుకు ఏ మూల్యం చెల్లించబడదు. సమర్పించేవారికి (టెండరర్) సలహా (ఎడ్వైజ్) అందజేసిన తర్వాత అటువంటి నోట్లు/ నాణాలు బ్యాంక్ చేత అట్టిపెట్టుకోబడుతాయి.

(vi) ఆర్ బిఐ చేత జారీ చేయబడిన బ్యాంక్ నోట్ల యొక్క సురక్షా లక్షణాలు సామాన్య ప్రజలకు సమాచారంగా బ్యాంక్ యొక్క వెబ్ సైట్ http://www.rbi.org.in/currency/banknotes.html లో ఇవ్వడం జరిగింది.

(vii) ఒక వేళ సామాన్య ప్రజానీకంలో ఎవరైనా ఏదైనా ఆర్ బిఐ కార్యాలయాల వద్ద పై మార్పిడి వసతులు అందుకోవడంలో ఏదైనా ఇబ్బందిని ఎదుర్కున్నట్లయితే లేదా ఏదైనా లంచం ఇవ్వవలసిందిగా అడిగినట్లయితే, అతను ప్రాంతీయ కార్యాలయం యొక్క విచారణ (ఎంక్వైరీ) వద్ద మెయిస్ టెయిస్ చేయబడే ఫిర్యాదు పుస్తకం/ రిజిస్టర్ లో ఒక ఫిర్యాదును నమోదు చేయవచ్చు లేదా ఆ సంబంధిత ఆర్ బిఐ కార్యాలయం యొక్క ఇష్యూ డిపార్ట్ మెంట్ యొక్క ఇస్-ఛార్జి దృష్టికి తీసుకురావచ్చు. అనుబంధంలో ఇస్-ఛార్జీల యొక్క హోదా మరియు చిరునామాలు ఇవ్వడం జరిగింది.

(xiv) రిజర్వ్ బ్యాంక్ యొక్క సిబ్బంది మరియు అధికారులు (ఆఫీసర్లు) పబ్లిక్ లోని ప్రతి సభ్యుని పట్ల మర్యాదగానూ విచారణ పూర్వకంగానూ వ్యవహరిస్తారు. సిబ్బంది సహాయపూర్వకంగా ఉంటారు మరియు వినియోగదారుని యొక్క విచారణలు (ఎంక్వైరీలు) మరియు ఫిర్యాదులకు సత్వరం హాజరవుతారు.

8. వాణిజ్య బ్యాంకుల కౌంటర్ల వద్ద మురికిపట్టిన మరియు చిరిగిపోయిన నోట్లు మరియు నాణాల మార్పిడి

(i) రిజర్వ్ బ్యాంక్ యొక్క కార్యాలయాలు ఎంపిక చేయబడిన కేంద్రాల్లో స్థితమై ఉన్నాయి. అందువల్ల మురికిపట్టిన నోట్ల మార్పిడి, నోట్ల నుండి నాణాలకు మరియు నాణాలనుంచి నోట్లకు మార్పిడి వసతి కోసం షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల శాఖల వద్ద బ్యాంక్ ఏర్పాటు చేసింది. పబ్లిక్ సెక్టర్ బ్యాంకుల యొక్క అన్ని శాఖల వద్ద మరియు ప్రైవేట్ సెక్టర్ బ్యాంక్ యొక్క కరెన్సీ చెస్ట్ శాఖల వద్ద మురికిపట్టిన నోట్ల మార్పిడి వసతి ఉండగా, చిరిగిపోయిన/ ముక్కలైన నోట్ల మార్పిడి వసతి కేవలం వాణిజ్య బ్యాంకుల యొక్క కరెన్సీ చెస్ట్ శాఖల వద్ద మాత్రమే లభ్యమవుతుంది. చిరిగిపోయిన/ ముక్కలైన నోట్ల మార్పిడి చేసుకునే వసతి గల కరెన్సీ చెస్ట్ శాఖల లిస్ట్ ఆర్ బిఐ కార్యాలయాల యొక్క విచారణ (ఎంక్వైరీ) కౌంటర్ వద్ద లభిస్తుంది. అటువంటి కరెన్సీ చెస్ట్ శాఖలు చిరిగిపోయిన నోట్ల మార్పిడి వసతి లభిస్తుంది అనే విషయాన్ని నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించవలసిందిగా ఆదేశాలు కలిగి ఉన్నాయి. ఒక వేళ ఏదైనా అటువంటి శాఖ మార్పిడి వసతిని అందించేందుకు నిరాకరిస్తే, బాధితులైన ప్రజలు సంబంధిత వాణిజ్య బ్యాంక్ యొక్క ఛెయిర్మస్ మరియు మేనేజింగ్ డైరెక్టర్/ సిఇఒ కు ఫిర్యాదు చేయవచ్చు. ఒక వేళ బాధానివారణ జరగనట్లయితే, ఆ విషయం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క సంబంధిత ప్రాంతీయ కార్యాలయం దృష్టికి తీసుకుని రావచ్చు.

(ii) ఇతర బ్యాంకుల యొక్క శాఖలు అంటే కో- ఆపరేటివ్ బ్యాంకులు మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, వారి వీలు ప్రకారం నోట్లు మరియు నాణాలను మార్పిడి చేస్తాయని ఆశించడం జరుగుతోంది. ఏమైనప్పటికి, అవి చిరిగిపోయిన నోట్ల మార్పిడి చేసే అధికారాలు కలిగి ఉండవు.

9. సలహా/ వ్యాఖ్య

ఒక వేళ పబ్లిక్ లో ఎవరికైనా సిటిజెన్స్ చార్టర్ కు సంబంధించి అందించేందుకు ఏదైనా సలహా/ వ్యాఖ్య ఉన్నట్లయితే, అతను ఛీఫ్ జనరల్ మేనేజర్, డిపార్ట్ మెంట్ ఆఫ్ కరెన్సీ మేనేజ్మెంట్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ ఆఫీస్, షహీద్ భగత్ సింగ్ మార్గ్, ముంబయి - 400 001 కు వ్రాయ వచ్చును.

**అనుబంధం**

**ఆర్ బిఐ ఇష్యూ కార్యాలయాల చిరునామాలు మరియు వాటి అధికార పరిధి (జూరిస్డిక్షన్)**

| క్రమ. సం. | ఆర్ బిఐ కార్యాలయం యొక్క నెం. పేర మరియు చిరునామా | అధికార పరిధి (జూరిస్డిక్షన్) |
|---|---|---|
| 1 | జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్,<br>2వ అంతస్తు, గాంధి బ్రిడ్జ్ దగ్గర, అహ్మదాబాద్ - 380 014. | గుజరాత్ రాజ్యం మరియు దాద్రా మరియు నాగర్ హవేలి మరియు దామన్ మరియు డైయుల కేంద్ర పాలిత ప్రాంతాలు |
| 2 | జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్,,<br>10/3/8, నృపతుంగా రోడ్, బెంగుళూరు – 560 001. | కర్ణాటక రాజ్యం |
| 3 | జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్,<br>పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మార్గ్, పోస్ట్ బాక్స్ నెం. 16,<br>భుబనేశ్వర్– 751 001 | ఒరిస్సా రాజ్యం |
| 4 | జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్,<br>మెయిన్ బిల్డింగ్, షహీద్ భగత్ సింగ్ మార్గ్, ఫోర్ట్,<br>ముంబయి- 400 001. | గ్రేటర్ ముంబయి, అంటే ముంబయి ద్వీపం మరియు చుట్టుప్రక్కల పొలిమేరల్లోని జిల్లా (సబ్ అర్బన్ డిస్ట్రిక్ట్) (పశ్చిమ మరియు మధ్య రైల్వేల్లో గల దహిసార్ మరియు ములుండ్ ని ఉరామరికగా కలిపే ఒక గీతకి దక్షిణం వైపున) |
| 5 | డెప్యూటి జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్, హోషంగాబాద్ రోడ్,<br>పోస్ట్ బాక్స్ నెం. 32, భోపాల్ - 462 011. | మధ్య ప్రదేశ్ రాజ్యం |
| 6 | డెప్యూటి జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్,<br>ప్లాట్ నెం. 3, సెక్టర్ 10, ఎచ్. ఎచ్. నిర్మలా దేవి మార్గ్,<br>సిబిడి, బేలాపూర్, నవీ ముంబయి – 400 614. | మహారాష్ట్ర రాజ్యంలోని అహ్మద్ నగర్, కొల్హాపూర్, నాసిక్, పూనె, రాజ్ గడ్, రత్నగిరి, సాంగ్లి, సతారా, సింధుదుర్గ్, సోలాపూర్ మరియు థాని జిల్లాలు మరియు గోవా రాజ్యం. |
| 7 | డెప్యూటి జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్,<br>సెంట్రల్ విస్టా, ఆపోజిట్ టెలిఫోన్ భవన్ (టెలిఫోన్ భవన్ కు ఎదురుగా), సెక్టర్ 17, చండీగడ్ – 160 017. | హర్యానా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాజ్యాలు మరియు చండీగడ్ కేంద్ర పాలిత ప్రాంతం. |
| 8 | జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్, ఫోర్ట్ గ్లేసిస్ నెం. 16,<br>రాజాజి సలాయి, పోస్ట్ బాక్స్ నెం. 40, చెన్నై – 600 001. | తమిళనాడు రాజ్యం మరియు పాండిచెరి కేంద్ర పాలిత ప్రాంతం |
| 9 | జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్,<br>స్టేషన్ రోడ్, పాన్ బజార్, పోస్ట్ బాక్స్ నెం. 120,<br>గౌహతి – 781 001. | అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరామ్, నాగాలాండ్ మరియు త్రిపుర రాజ్యాలు. |
| 10 | జనరల్ మేనేజర్,<br>ఇష్యూ డిపార్ట్ మెంట్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,<br>6-1-65, సెక్రెటేరియట్ రోడ్, సైఫాబాద్, హైదరాబాద్ - 500 004. | ఆంధ్ర ప్రదేశ్ రాజ్యం |
| 11 | జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్,<br>రైల్ హెడ్ కాంప్లెక్స్, జమ్ము – 180 012. | జమ్మూ మరియు కశ్మీర్ రాజ్యం |
| 12 | జనరల్ మేనేజర్,<br>ఇష్యూ డిపార్ట్ మెంట్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,<br>రాంబాగ్ సర్కిల్, టోంక్ రోడ్, పోస్ట్ బాక్స్ నెం.12, జైపూర్ – 302 004. | రాజస్థాన్ రాజ్యం |
| 13 | జనరల్ మేనేజర్,<br>ఇష్యూ డిపార్ట్ మెంట్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,<br>ఎమ్ జి మార్గ్, పోస్ట్ బాక్స్ నెం. 82/142, కాన్పూర్ – 208001. | ఉత్తర్ ప్రదేశ్ రాజ్యం,<br>ఉత్తరాంచల్ |
| 14 | జనరల్ మేనేజర్,<br>ఇష్యూ డిపార్ట్ మెంట్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,<br>పోస్ట్ బ్యాగ్ నెం. 49, కోల్ కటా – 700 001. | సిక్కిం, పశ్చిమ బెంగాల్ రాజ్యాలు మరియు అండమాన్ మరియు నికోబార్ ద్వీప సమూహాల కేంద్ర పాలిత ప్రాంతం |
| 15 | జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్,<br>మెయిన్ ఆఫీస్ బిల్డింగ్, డా. రాఘువేంద్ర రావ్ రోడ్,<br>పోస్ట్ బాక్స్ నెం. 15, సివిల్ లేన్స్, నాగ్పూర్ – 440 001. | ఛత్తీస్ గడ్ రాజ్యం మరియు మహరాష్ట్ర రాజ్యంలో అకోలా, అమరావతి,ఔరంగాబాద్, బీడ్, భండారా, బుల్ధానా, చంద్రపూర్, ధులె, గడ్ చిరోలి, హింగోలి, జల్గాప్, జాల్నా, లాటూర్, నాగ్పూర్, నాన్డేడ్, ఉస్మానాబాద్, పర్భని, వార్ధా, యావత్మల్ జిల్లాలు. |
| 16 | జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్,<br>6, సంసద్ మార్గ్, న్యూ డిల్లీ – 110 001. | డిల్లీ రాజ్యం |
| 17 | డెప్యూటి జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇష్యూ డిపార్ట్ మెంట్,<br>సౌత్ గాంధి మైదాన్, పోస్ట్ బాక్స్ నెం. 162, పట్నా – 800 001. | బిహార్ మరియు ఝార్ఖండ్ రాజ్యం |
| 18 | డెప్యూటి జనరల్ మేనేజర్,<br>రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,<br>ఇష్యూ డిపార్ట్ మెంట్, బేకరీ జంక్షన్,<br>పోస్ట్ బాక్స్ నెం. – 6507, తిరువనంతపురం – 695 033. | కేరళ రాజ్యం మరియు లక్షద్వీప్ కేంద్ర పాలిత ప్రాంతం |